
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
24 ఏప్రిల్ 2025
పేజీలు : 10

## ఉమ్మడి మాగనూర్‌లో ...

# బిజెపి ఢీలా..



### ఇద్దరు అధ్యక్షులను నియమించాలని అధిష్టానానికి సూచన

### అప్పుడే పార్టీ పుంజుకుంటుందని కార్యకర్తల మనోగతం

**మాగనూర్, ఏప్రిల్ 23, (జనం సాక్షి):** మా గనూర్ ఉమ్మడి మండలం పెద్దది కావడం వల్ల ఒకే అధ్యక్షుడు ఉండడంతో పార్టీ కార్యక్రమాలు సాగక కార్యకర్తలు డీలా పడుతున్నారు.మాగనూర్ మండలం రెండు మండలాలుగా విడిపోయింది. కొత్తగా కృష్ణ మండలం అవతరించింది. మాగనూర్ మండలంలో 7 ఎంపిటిసి స్థానాలు, ఒక జడ్పీటిసి,16 గ్రామ పంచా యితీలు ఉన్నాయి. అలాగే కృష్ణ మండల ంలో 7 ఎంపిటిసి,ఒక జడ్పీటిసి,13 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. అయితే ఉమ్మడి మాగనూర్ మండలం రెండు మండలాలుగా ఏర్పడ్డాక మిగతా పార్టీలన్నీ కృష్ణ,మా గనూర్ రెండు మండలాలకు వేరు వేరుగా మండల అధ్యక్షులను నియమిం చాయి. ఒక్క బిజెపి మాత్రమే ఉమ్మడి మా గనూరు మండ లానికి ఒకే అధ్యక్షుడిని నియమించింది. దాంతో భౌగోళికంగా పెద్దగా ఉన్న ఉమ్మడి మండలంలో ఒకే అధ్యక్షుడు ఉండడంతో పార్టీ కార్యక్రమాలు ముందుకు సాగడం లేదన్న అభిప్రాయం కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. 50 బూత్ లకు ఒక అధ్యక్షుడు ఉండాలన్న పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. రెండు మండలాలకు కలిపి ఒకే అధ్యక్షుడు ఉండడంతో కార్యక్రమాలు నెమ్మదిస్తున్నాయని సమన్వయం కొరవడి పార్టీ అభివృద్ధికి ఆటంకం కలుగుతుందనీ అభిప్రాయ పడుతున్నారు.కృష్ణ,మా గనూర్ మండలాలకు వేరువేరుగా పార్టీ మండల అధ్యక్షులను నియమించాలని కార్యకర్తలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు.అలా నియమిస్తెనే రెండు మండలాల్లోనూ బిజెపి పటిష్టం కావడానికి ఆస్కారం ఉంటుందని తమ మనోగతాన్ని కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు.



# రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు

### మల్టీ జోన్ -2 ఐజి పి.సత్యనారాయణ

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 23 (జనం సాక్షి)** మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మల్టీ జోన్ -2 ఐ జి సత్యనారాయణ హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐజి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా, జిన్నారం గ్రామ శివారులో నిర్మాణంలో ఉన్న శివాలయం ముందు ఉన్న శివుని విగ్రహం ధ్వంసం అయిన విషయమై మంగళవారం సాయంత్రం జిన్నారం మండ లంలో జరిగిన సంఘటనల పై జిల్లా ఉన్నత అధికారులచే దర్యాప్తు చేయించడం జరిగింద న్నారు. ఈనెల 19 సాయంత్రం 5:24 గంటల సమయంలో మిగతా2లో

## ఉగ్రదాడిని నిరసిస్తూ నిరసన ర్యాలీ



**తూప్రాన్ ఏప్రిల్ 23(జనం సాక్షి):** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని పెహెల్గంలో పర్యాట కులపై ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలతో అన్ని పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారి ఆత్మలు శాంతించాలని కుటుంబాలకు సానుభూతి తెలిపారు .దాడికి నిరసనగా బుధవారం తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో పాకిస్తాన్ డౌన్డౌన్ అంటూ మహంకాళి దేవాలయం నుండి బస్టాండ్ వరకు బస్టాండ్ నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు జాతీయ జెండాలతో భారీ నిరసన ర్యాలీని చేపట్టారు. దాడులకు హత్యకాండకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిం చారు. నాయకులు కార్యకర్తలు హిందు వులు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు.



# భూ భారతి చట్టం

# చారిత్రాత్మకం

### - వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

### - ప్రజలందరూ అవగాహన చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 23 (జనం సాక్షి)** భూ సమస్యల పరిష్కారానికి తీసుకొచ్చిన భూ భారతి చట్టం చారిత్రాత్మకం అని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. ఎన్నికల సందర్భంగా అప్పటి పి.సి.సి. అధ్యక్షులుగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ధరణి వల్ల రైతులు అనుభవిస్తున్న కష్టాలను చూసి ఎన్నికల్లో గెలిపిస్తే మాయదారి ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో పడేస్తామని చెప్పడంతో రాష్ట్ర ప్రజలు తమ ఓటు వేసి గెలిపించారని, అందుకు అనుగుణంగా 14 నెలల్లో ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టాన్ని తీసుకు రావడం జరిగిందనీ మేఘా రెడ్డి అన్నారు. శ్రీరంగాపూర్ మండలంలోని కామన్ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం - 2025 అవగాహన కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధరణి స్థానంలో రైతులకు మేలు చేసే రైతు పక్షపాతి అయిన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం తిరిగి రెవెన్యూ వ్యవస్థను తీసుకురావడంజరుగుతుందన్నారు. ప్రభుత్వ అధికారులను గుండెల్లో పెట్టుకొని సమస్యలు పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీరంగాపూర్ దేవాలయ పరిధి లో పర్యాటక అభివృద్ధి కొరకు 150 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అందుకు పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీరంగాపూర్ డ్యామ్ కింద ఉన్న ఇళ్ల ముందు డ్యాం నీళ్ళు వస్తున్నాయని త్వరలోనే ఒక పరిష్కారం చూపిస్తామని తెలియజేశారు. అవగాహన సదస్సులో మిగతా2లో

# పేదలకు సన్న బియ్యం ఒక వరం

### వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి



**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** పేద ప్రజలకు సైతం ఉన్నత వర్గాల ప్రజలు తినే సన్న బియ్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూ.3.10 కోట్ల మంది ప్రజలకు ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.

బుధవారం శ్రీరంగా పూర్ మండలంలోని పశువుల వెంకటయ్య, మంజుల అనే లబ్ధిదారుని ఇంట్లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలసి సహపంక్తి భోజనం చేశారు. ప్రభుత్వం చౌకధర దుకాణం ద్వారా ఇచ్చిన సన్న రకం బియ్యం నాణ్యత ఎలా ఉంది అనేది స్వయంగా తిని తెలుసుకున్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అందులో భాగంగానే చౌక ధర దుకాణం ద్వారా పేద ప్రజలకు సన్న రకం బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఇందిరమ్మ ఇల్లు కావాలా అని పశువుల వెంకటేష్ వారి సతిమణి మంజులను అడిగి తెలుసుకున్నారు. స్పందించిన కుటుంబ సభ్యులు సన్న బియ్యం అన్నం ఎంతో రుచికరంగా ఉందని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లబ్ధిదా రుల కుటుంబ సభ్యులతో కలిసి ఫోటో దిగారు. రుచికరమైన భోజనం పెట్టినందుకు పర్వతాలకు జిల్లా కలెక్టర్, శాసన సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఆర్డీ ఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ మురళి, ఇతర మండల అధికారులు తదితరులు ఉన్నారు.



## తూప్రాన్ గీతా విద్యార్థినిని అభినందించిన జిల్లా కలెక్టర్

**తూప్రాన్ ఏప్రిల్ 23 (జనం సాక్షి):** ఇంటర్మీడియట్ ఫలితాలలో 470/468 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన తూప్రాన్ గీతా కాలేజి విద్యార్థిని టి.కృతికను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , ఆర్డీవో జయచంద్ర రెడ్డిలు అభినందించారు. ఆమెను శాలువతో సన్మానించారు. ఇకముందు ఇదే పట్టుదలతో అక్కుంటిత దీక్షతో ఉన్నత చదువులలో అత్యధిక మార్కులు సాధించి ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి సేవ చేయాలన్నారు. ఇంతటి గొప్ప విజయాన్ని సాధించిన ందుకు విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు కళాశాల యాజమాన్యం ,సిబ్బంది కృషిని ఆయన అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## భూ భారతి చట్టం చారిత్రాత్మకం

పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి భూమితో సంబంధం ఉంటుందని ఏదో ఒక సమయంలో అవసరం వస్తుందన్నారు. అంత ముఖ్యమైన భూమి, భూ చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టంపై ప్రజ లు క్షుణ్ణంగా తెలుసుకోవాలని అందుకే చట్టం గురించి కరపత్రాలు పంచడం జరుగుతుందన్నారు. భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం మాట్లాడి ప్రజలకు అవగాహన కల్పించారు. పెబ్బేరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మీ, శ్రీరంగాపూర్ తహసిల్దార్ మురళి, ఎంపీడీఓ రవీం దర్ , మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తే చర్యలు

కొన్ని కోతులు వచ్చి శివుని విగ్రహం గుట్టపై నుండి క్రిందికి తోసివేయ దంతో క్రిందపడిన శివుని విగ్రహం ధ్వంసం అయినట్టు విచారణలో తెలిసిందన్నారు. వివరాలలోనికి వెళితే మంగళవారం సాయంత్రం గేమ్స్ ఆడుకొని శివాలయం వైపు నుండి వస్తున్న మదర్సా విద్యార్థులను చూసిన కొందరు స్థానికులు వారిని ప్రశ్నించిన అనంతరం శివాలయం వద్ద ధ్వంసమైన శివుని విగ్రహాన్ని చూసి, మదర్సా విద్యార్థులే ఈ పని చేసినట్లుగా భావించి, పూర్తి వాస్తవాలను తెలుసుకోకుండా కొంత మంది వ్యక్తులు పెద్ద సంఖ్యలో వెళ్ళి మదర్సా లో ఆస్థి నష్టం చేయడం జరిగిందన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు చేసి, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే సహించేది లేదని, అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగాయని, గత 6 నెలల క్రితం సదాశివపేటలో ఓ గుడిలో ఆవులు ధ్వంసం చేస్తే, ఇదే విధంగా తప్పుడు ప్రచారం చేయడం జరిగిందని, విచారణలో వాస్తవాలు రాబట్టి సమస్యకు పరిష్కారం చూపడం జరిగిందని అన్నారు. జిల్లా ప్రజలందరూ మత సామరస్యం కలిగి ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. ఎవ్వరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని, ఇలాంటి సంఘటనలు ఎదురైనప్పుడు సమీప పోలీసు స్టేషన్ లో సమాచారం అంధించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యల చేసినా, సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టినా చట్టరిత్య కఠిన చర్యలు ఉంటాయని ఐజి హెచ్చరించారు. అట్టి సంఘటనలో అనవసర రూమర్స్ ప్రచారం చేసి, ప్రజా శాంతికి విఘాతం కలిగించిన వారిని కఠినంగా శిక్షించడం జరుగుతుందని అన్నారు. ఈ సమస్యను జటిలం కాకుండా త్వరితగతిన స్పందించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా అధికారులను, సిబ్బందిని ఐజి అభినందించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ , వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నాగలిగిద్దలో నేడు భూభారతి అవగాహన సదస్సు



**నాగలిగిద్ద ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** నగలుగిద్ద మండలంలో భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు - 2025) రేపు గురువారం మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమం ఉంటుందని ఎమ్మార్వో శివరామకృష్ణ తెలిపారు. ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,అదనపు కలెక్టర్ డి.మాధురి, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, హాజరవుతారని రైతుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తాహా సిల్దార్ శివరామకృష్ణ కోరారు.

## ఇంటర్ ఫలితాల్లో విద్యార్థిని తస్కియా ఫైజా ప్రతిభ

**- రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు, జిల్లాస్థాయిలో ప్రథమ ర్యాంకు**

**జహీరాబాద్,ఏప్రిల్ 23 ( జనం సాక్షి)**



పట్టణానికి చెందిన తస్కియా ఫైజా, 2024-25 ఇంటర్మీడియట్ ఫలితాల్లో అసాధారణ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించి జహీరాబాద్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది. తస్కియా ఫైజా, జహీరాబాద్ ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలలో బైపిసి గ్రూప్‌లో చదువుతూ, 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి ఈ ఘనతను సొంతం చేసుకుంది. ఆమె ఈ ర్యాంకుతో రాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థినిగా నిలిచింది. ప్రభుత్వ కళాశాలలో చదువుతూ, ఎటువంటి కోచింగ్ సెంటర్ సహాయంలేకుండా తన కష్టపడి సాధించిన ఈ విజయం విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోంది. తస్కియా ఫైజా అభినందనలు అర్హించింది. ఆమె తల్లిదండ్రులు, అధ్యాపకులు, సహ విద్యార్థులందరూ ఈ విజయాన్ని గొప్పగా సెలబ్రేట్ చేస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, జహీరాబాద్ విద్యా ప్రాంగణంలో విద్యా సంస్థల ప్రతినిధులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. "ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించగలరన్న సత్యాన్ని తస్కియా నిరూపించిందని అని వారు వ్యాఖ్యానించారు.

# ఉగ్ర దాడిని నిరసిస్తూ ర్యాలీ



### చిలప్ చేడ్ లో కొవ్వొత్తుల ర్యాలీ

**చిలప్ చేడ్, ఏప్రిల్ 23 జనంసాక్షి :** జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాద దాడిలో మృతి చెందిన టూరిస్టుల ఆత్మశాంతి చేకూరాలని చిలప్ చేడ్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి టూరిస్టుల ఆత్మ శాంతి చేకూరేలా కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేష్, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి వెంకటేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎల్లేష్, శివరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### శాంతియుతంగా కొవ్వొత్తుల ర్యాలీ



**ఝరాసంగం, ఏప్రిల్ 23(జనం సాక్షి):** కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన మృతులకు నివాళులు అర్పిస్తూ ఝరసంగం హిందూ ధార్మిక సంఘం ఆద్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళి అర్పించారు. క్రిష్ణ,రాజేందర్ సింగ్, శ్రీనివాస్,నాగన్న, సంగమేశ్వర్ రెడ్డి,రవి,శ్రీనివాస్, వీరేశం ,రమేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉగ్ర దాడిని నిరసిస్తూ మనోహర్ బాదులో ర్యాలీ



**తూప్రాన్ ఏప్రిల్ 23 (జనం సాక్షి):** మనోహరాబాద్ మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జిలతో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్,రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ గారు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి,మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ సాదు సత్య నారాయణ, కొత్తూరి నర్సింలు, మండల సీనియర్ నాయకులు పాగాలా అజయ్, కొల్తూరి నరేష్ గౌడ్,కొత్తూరి మల్లేష్, హరిబాబు గౌడ్,కరాటే మల్లేష్, మామిళ్ళ ప్రణయ్, చాపల విజయ్, కిరణ్, రాజేష్ గౌడ్, శ్రీశైలం యాదవ్, రితీష్ ముదిరాజ్, ఎర్ర కృష్ణ, ఉసిరిక పల్లి రాజు, బాలకృష్ణ, కర్రె కనకరాజు, ప్రవీణ్ యాదవ్, పంది నవీన్, మంచి గిరీష్, కళ్లెం యాదగిరి, నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### పార్టీలకతీతంగా క్యాండిల్స్ ర్యాలీ



**తూప్రాన్ ఏప్రిల్ 23 (జనం సాక్షి):** ఈ కార్యక్రమంలో నాయకులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, బండారు దుర్గారాజు యాదవ్, స్వర్గం వెంకట నారాయణ, తాటి విఠల్, కే.వేణుగోపాల్, భాస్కర్, రామునిగారి మహేష్ గౌడ్, అర్.అశోక్ కుమార్ గౌడ్, ఆడేపు మధుసూదన్, బొంది రమేష్ గౌడ్, దోమలపల్లి ఆంజనేయులు, మామిండ్ల శ్రీశైలం, నాగులపల్లి సిద్ధిరాములు యాదవ్, పోల శ్రీనివాస్ గుప్త, కోడిప్యాక సంతోష్ గుప్త, పసుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



### చిన్న శంకరంపేట మండల కేంద్రంలో

ఉగ్రవాద దాడిని నిరసనగా కొవ్వొత్తుల పార్టీలకతీతంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోగుల రాజు, బిజెపి జిల్లా నాయకులు జనగామ మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నైన బోయిన దశరథ్, సీనియర్ నాయకులు వనం నర్సింలు, హిందూ సంఘాలు నాయకులు దుర్గం నవీన్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు సంద్రు మధు, మండల ఉపాధ్యక్షుడు మేడి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు , బిజెపి నాయకులు పెంటా గౌడ్, మెట్టు నర్సింలు, ఈత పార్టీల నాయకులు దినకర్, సురేష్, ప్రవీణ్, యాదగిరి, బైండ్ల రాజ్ కుమార్, చిప్ప కృష్ణ , ఆంజనేయులు, నరస గౌడ్ ప్రజలు పాల్గొన్నారు.

### గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో..





**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)** జమ్ము కాశ్మీర్ పర్యాటకుల మరణం పట్ల గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో.. సంతాపం వ్యక్తం చేశారు. గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘంఅధ్యక్షుడు కొత్తపల్లి అంజి, ఉపాధ్యక్షుడు కేఎన్ఆర్ నరసింహ పాల్గొన్నారు.

### విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రదాడిలో మరణించిన హిందూ యాత్రికుల ఆత్మశాంతి చేకూరాలని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ ఏర్పాటు చేశారు. సాయంత్రం ఎంఏఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి గద్వాల పురవీధుల గుండా కృష్ణవేణి చౌక్ వరకు హిందూ బంధువులు,హిందూ సంఘాలు,విద్యార్థి సంఘాలు,కులసంఘాలు అందరూ కలిసి భారీ సంఖ్యలో పాల్గొన్నీ కృష్ణవేణి చౌక్ నందు వారి ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## నకిలీ విత్తనాల కేసులో సబ్ ఆర్గనైజర్ రిమాండ్

**మల్దకల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)** నకిలీ విత్తనాల కేసులో కుర్తిరావులచెరువు గ్రామానికి చెందిన సబ్ ఆర్గనైజర్ శ్రీను అనే వ్యక్తిని బుధవారం రిమాండ్ చేశారు. దర్యాప్తులో ఇంకా ఎంతమంది ఉన్న వారిపై కూడా చర్యలు తీసుకుంటాం భవిష్యత్తులో ఇలాంటి నేరాలకు సంబంధించి నిందితుల ఆస్తులపై కూడా విచారణ జరిపి,చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై నందీకర్ తెలిపారు. రైతులకు నష్టం కలిగించే నేరాల పట్ల ప్రభుత్వం గంభీరంగా ఉందని నకిలీ విత్తనాల సరఫరాలో పాల్గొన్న వారిపై ఇకపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నేడు భూభారతిపై అవగాహన



**చారకొండ, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంపై గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఉదయం 10:30 గంటలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సునిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అదనపు కలెక్టర్ అమరేందర్, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను హాజరవుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. భూభారతి అవగాహన కార్యక్రమానికి మండలంలోని ప్రజలు, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరు కావాలని తహసీల్దార్ సునీత కోరారు.

## వేసవిలో పిల్లలు జాగ్రత్త : ఎస్ఐ



**రాజోలి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** వేసవిలో పిల్లలు, యువకులు ఈత నేర్చుకోవడానికి నదులు, కాలువల వద్దకు వెళ్తున్నారని చిన్న నిర్లక్ష్యంతో నిండి ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని రాజోలి ఎస్సై జగదీశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈత కొట్టాలన్న ఉత్సాహం ఉన్న పిల్లలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నీటిలోకి దిగితే ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉన్నది. పట్టణాలు, నగరాల్లో ఉండే పిల్లలు తమ బంధువుల వద్దకు, స్వగ్రామాలకు వస్తుంటారు. వీరికి చెరువులు, నీళ్లలోతు, ఈత కొట్టడంపై పెద్దగా అవగాహన ఉండదు. ఈతరాని పిల్లలు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయే ప్రమాదముంది. కావున తల్లిదండ్రులు పిల్లలను కనిపెడుతూ ఉండాలి. మైనర్లకు సరదా కోసం ద్విచక్ర వాహనాలు ఇస్తే మీ జీవితంలో కొత్త సమస్యలు కొని తెచ్చుకున్నట్లేనని ఎస్ఐ పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి



•బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్

**కొమురవెల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి):** ఈ నెల 27వ వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని, విద్యార్థి, యువజన విభాగం పెద్ద ఎత్తున తరలి రావాలని కొమురవెల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డులో నిర్వహించే సభకి విద్యార్థి, యువజన విభాగం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలన తెలంగాణ రాష్ట్రానికి శాపంగా మారిందని, కాంగ్రెస్ వైఫల్యాలు తెలంగాణ ప్రజలకు అర్థమయ్యాయన్నారు. యావత్ తెలంగాణ ప్రజలు కెసిఆర్ గురించి మాట్లాడుతున్నారు అని, కెసిఆర్ సందేశం కోసం రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారు అని తెలిపారు. ప్రజలకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని, మోసపూరితమైన పాలనను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం అయిందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఫీ రియంబర్స్మెంట్, గురుకుల పాఠశాలల్లో చనిపోయిన విద్యార్థులకు 50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి అని, యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా బరోసా కార్డ్ అందజేయాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ శ్రీధర్, గౌటె రవి, గజ్జె వెంకటేష్, ముక్కు విరాట్ బాబు, మహేందర్ యాదవ్, లింగంపల్లి అజయ్ కుమార్, మ్యాకల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవాన్ని విజయవంతం చేయాలి



**న్యాల్‌కల్, ఎప్రిల్ 23, (జనం సాక్షి) :** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం అహర్నిశలు కృషిచేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించు కున్న టిఆర్ఎస్ / బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మండలపార్టీ యువనాయకుడు మహ్మద్ ఆసిఫ్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని హదునూర్ గ్రామంలో పార్టీ యువ నాయకులతో సమావే శాన్ని ఏర్పాటు చేశారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 27న వరంగల్ జిల్లా, ఎల్కతుర్తి, హనుమకొండ వేదికలో జరగనున్న రజతోత్సవ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 27న జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



•మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య

**నంగునూరు, ఏప్రిల్ 23, (జనంసాక్షి):** రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడతారని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది ముఖ్యంగా రైతులను మోసం చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి రైతు భరోసా రుణమాఫీ వంటి పథకాలతో రైతులను చాలా దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే మరి ప్రజలు ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలను కుట్రలను మరి గమనించాలి రేపు 27న జరిగే టిఆర్ఎస్ రజతోత్సవ సభను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం ఇందులో మాజీ సర్పంచ్‌లు ఎల్లంకి రవీందర్ రెడ్డి, కుమారస్వామి, ఎంపీటీసీ మాజీ శివశంకర్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఏల్పుల ఐలయ్య., ఉప సర్పంచ్ మాజీ ఓజాల్, ఎస్ఎస్ డైరెక్టర్ గంగుల రవి, లక్ష్మణ్ ,నరేష్ గౌడ్ కనకయ్య ,మల్లేశం,వేణు ,రాములు, రమేష్, సంపత్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చిన్నశంకరంపేట: ఏప్రిల్ 23(జనంసాక్షి):** ఇటీవల చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపడుచు సత్యమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న దాతలు ఎన్ఆర్ఐ కంజర్ల చంద్రశేఖర్, డాక్టర్ రాధిక శ్రీధర్ డయాగ్నొస్టిక్ సెంటర్ వారు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిరూ. 8000 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉడుతశ్రీమన్, నిద్రపోయిన స్వామి, తుపాకుల శ్రీనివాస్, మాల్తూం భాస్కర్, ఆడపడుచు నాగరాజు, మల్గ నాగరాజు, శ్రీహరి మహేష్, రాములు, రాజు, దేవరాజు, పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని నిరుపేద వధువు వివాహానికి మిత్రుల సహకారంతో చేయూత



**నంగునూరు,ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** నంగునూరు మండలం తిమ్మాయిపల్లిగ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రంగధాం భాను గజ్వేల్ మండల పరిధిలోని క్యాసారం గ్రామానికి చెందిన మిత్రుడు కనక ప్రసాద్ చెల్లెలు వివాహానికి ఆర్థిక ఇబ్బందుల వలన సహకారం అందించాలని రంగధాం భానుకి కతెలపడంతోనే రంగధాం భాను తనా మిత్రులందరి సహాయ సహకారాలతో వివాహానికి 11016/ రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రంగదాం బాను మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాద ములు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## న్యాయ విద్యాలయ సదస్సును వినియోగించుకోండి



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 23(జనంసాక్షి):** శంకరంపేట్ మండల కేంద్రంలో న్యాయ సేవా అధికార సమస్య ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సఖి కేంద్రంషీ టీం న్యాయవిజ్ఞానంపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు న్యాయవాది కరుణాకర్, ఆకుల శ్రీనివాస్ న్యాయవాది,సఖి కేంద్రం అధికారి రేణుక గంగామణి వెంకటేష్ రమేష్ పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకు విద్యార్థికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సన్మానం



**సదాశివపేట ఏప్రిల్ 23(జనంసాక్షి):** మండల పరిధి బొబ్బిలిగామ గ్రామానికి చెందిన విద్యార్థి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంక్ సాధించిన గాయత్రిని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సన్మానించారు. టీఎస్ ఆర్జె సిహెూతీ ప్రభుత్వ జూనియర్ కళాశాల జహీరాబాద్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న గాయత్రి ఎంపీసీ లో 470/468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది. బుధవారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాయత్రిని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ విద్యార్థిని, విద్యార్థి తల్లిదండ్రులను శాల్వాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఇలాగే కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ నల్లోల్ల కుమార్ మాట్లాడుతూ గ్రామ విద్యార్థి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించడం గ్రామానికి గర్వకారణం అని , గాయత్రి భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో ర్యాంకులు సాధిస్తూ రాష్ట్రస్థాయిలో గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు, బొబ్బిలిగామ గ్రామ మాజీ సర్పంచ్ నల్లోల్ల కుమార్, కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్, గోవర్ధన్ రెడ్డి, సలావుద్దీన్, అనిల్ కుమార్, విజయ్ కుమార్, హరీష్, శ్రీధర్ కృష్ణ రెడ్డి,నందు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రైతు ఉత్పత్తిదారుల సంఘం



**చిలప్‌చేడ్, ఏప్రిల్23 (జనంసాక్షి) :-** మండలంలోని రైతు ఉత్పత్తి దారుల సంఘం (ఎఫ్ పివో) చిలప్ చేడ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నాబార్డు డిడిఎం కృష్ణా తేజ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలప్ చేడ్ మండలంలో నాబార్డ్ ద్వారా ఫైజాబాద్ గౌతాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుంది దాదాపుగా గత మూడు సంవత్సరాల నుండి ధాన్యం కొనుగోలు చేపట్టడానికి నాబార్డు సంస్థ నుండి ఎన్నో ప్రయత్నాలు చేయడం జరిగింది అదృష్టవశాత్తు ఈ సంవత్సరం మా నాబార్డ్ (ఎఫ్‌పివో) సంస్థకు ఫైజాబాద్ గౌతపూర్ గ్రామాలలోని రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ముందుకు వచ్చామని ఇక్కడ ఉన్నటువంటి ఇరు గ్రామాల రైతులు సంఘం సభ్యుల సహకారంతో ఎటువంటి అటంకాలు జరగకుండా వరి ధాన్యని కొనుగోలు చేపడతామని ఇందుకు మండలంలోని అధికారుల సూచనలతో ఎఫ్ పి వో సంఘ సభ్యుల మద్దత్తుతో ధాన్యం కొనుగోలు చేపడతామని డిడిఎం కృష్ణ తేజ అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి డిడిఎం నిఖిల్ రెడ్డి,ఎన్జీవో ప్రేమ్ కుమార్, ఎంపీడీవో ఆనంద్, ఏఈఓ దివ్యశ్రీ, చిలప్ చేడ్ మండల ఎఫ్‌పివో అధ్యక్షులు యాసీన్,కార్యదర్శి గోపాల్ రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రావణి సింధుజ నాయకులు అంజి రెడ్డి మాణిక్ రెడ్డి శంకరయ్య మనోహర్ రెడ్డి ఎఫ్‌పివో సంఘం గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**చేర్యాల (జనంసాక్షి) ఎప్రిల్23 :** బీఆర్ఎస్ పార్టీ అంగరంగ వైభవ ంగా చేస్తున్న రజతోత్సవ సభకు బీఆర్ఎస్ రక్త కుటుంబ సభ్యులు అందరూ హాజరు కావాలని శనిగరం లక్ష్మణ్ కోరారు. బీఆర్ఎస్ పార్టీ గత 24 సంవత్సరాలు ప్రజల మన్నలను, ఆదరాభి మానాలు చూరకొని విజయవంతంగా 25వ సంవత్సరం లోకి అడుగుడిన సందర్భంగా ప్రతీ ఒక్కరూ ఈ పండుగను విజయ పూర్తి చేయాలని కో రుతున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో వ్య తిరేకత ఉందన్నారు. దానిని ఇక నమ్మరుఅని తెలిపారు. ప్రతీ ఒక్కరూ కేసీఆర్ పాలనును కోరుకుంటున్నారని ఆయ న తెలిపారు.



## యంగ్ ఇండియా, సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రధానోపాధ్యాయులు సంతోషి**

**కృష్ణ ఏప్రిల్ 23 (జనం సాక్షి):**
ఈ విద్యా సంవత్సరపు, చివరి రోజుల్లో అయిన, సందర్భంగా పీఎం శ్రీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణ మండలం కున్సిలో విద్యార్థులకు ప్రగతి పత్రాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో - పాఠశాల ప్రధానోపాధ్యాయిని సంతోషి మాట్లాడుతూ... విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని, తామి ఇన్ని రోజులు చదివిన పాఠాలను పునరాభ్యాసనం చేయాలని చెప్పారు. అలాగే వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా సూచించారు. మే ఒకటి నుంచి నిర్వహించనున్న యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ను పది రోజులు పాఠశాలలో నిర్వహిస్తున్నాం కాబట్టి స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య,హ్యాండ్ రైటింగ్, గేమ్స్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్ తదితరంశాలను విద్యార్థులు నేర్చుకోవడానికి మంచి అవకాశం అని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్, నరసింహులు, రమేష్, ఖాసీం అలీ, సౌమ్య, నర్సింలు, నాగేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం



**మల్దకల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో 2024 -25 విద్య సంవత్సరానికి ముగింపు పలుకుతూ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్ (ధ్రువపత్రాలను) అందజేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఫలితాల యందు ప్రతి తరగతిలో మొదటి ,రెండవ స్థానాల్లో నిలిచిన హాజరు శాతంలో మొదటి రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శాలువా మెమొంటో లతో సన్మానం చేశారు. తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు సమక్షంలో నూతన విద్యా సంవత్సరానికి ముందస్తు బడిబాట కార్యక్రమంలో ర్యాలీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వారి పిల్లలను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపడం వలన ఉత్తమ ఫలితాలను ఆశించవచ్చని ప్రధానోపాధ్యాయులు సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,సుజాత,జ్యోతి,శుభ, వరలక్ష్మి,రమణమ్మ,మణెమ్మ, జాకీర్ హుస్సేన్, బలరాముడు,నాగేశ్వరరావు నాగరాజు,ప్రదీప్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రిజ్వాన,జరీన,లక్ష్మీ, బజారన్న, మునెప్పతదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుత్రిక విద్యాభ్యాసానికి అండ చీర్ల నాగరాజు

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 23 (జనం సాక్షి)**



శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని సేరిపల్లెకు చెందిన దాసరి నర్మద నిరుపేద కుటుంబాన చెందిన బాలికకు చీర్ల నాగరాజు అండగా నిలిచారు. చదువుకో వాలని ఆశతో ఉన్న తల్లిదండ్రులు ఆర్థిక పరిస్థితి బాలేక పై తరగతులు చదివించలేక అట్టి విషయము తెలుసుకున్న శేరిపల్లె గ్రామానికి చెందిన చీర్ల నాగరాజు అనే ఆ గ్రామానికి చెందిన వ్యక్తి అతను హైదరాబాదులో బిల్డర్‌గా తన వృత్తిని కొనసాగిస్తూ అతను ఇట్టి విషయము తెలుసుకుని దాసరి నర్మదను ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు పూర్తి ఖర్చులతో నేను ఆమెకు చదువు చదివించే బాధ్యత పూర్తిగా తీసుకుంటానని భరోసా ఇచ్చారు. వాళ్ల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రస్తుతము ఆమె వాసుదేవి జూనియర్ కళాశాల వనపర్తి జిల్లా కేంద్రంలో ఫస్ట్ ఇయర్ బైపిసి ఫలితాల్లో 431 మార్కులు సాధించిందని ఇకముందు అత్యధిక మార్కులు సాధించాలని ఆమెను దత్తత తీసుకున్న చీర్ల నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.

# వ్యకాసం సమావేశాలు జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు**



**కృష్ణ, ఏప్రిల్ 23 (జనం సాక్షి):** మరికల్ మండల కేంద్రంలో ఈ నెల 26,27తేదీల్లో జరుగు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణ మండల కార్యదర్శి బొల్ల దేవప్ప సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుంజనూర్ ఆంజనేయులు కోరారు. కృష్ణ మండల పరిధిలోని కృష్ణ, హిందూపూర్, గుడెబల్లూర్,టై రోడ్డు, తదితర గ్రామాల్లో కరపత్రాలు పంచుతూ గోడ పత్రికలు విడుదల చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం పేదలు భూములు దౌర్జన్యంగా లాక్కోవాలని చూసినందుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పట్టాలు ఇస్తామని హామీనిచ్చినందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చారు .ఇచ్చిన మాట ప్రకారం పాస్ పుస్తకాలు, ఇవ్వాలని డిమాండ్ చేసారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు మూడు నెలలు గడుస్తున్నా డబ్బులు రావడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగ ఉపాధికి నిధులు తగ్గిస్తుందన్నారు.ఉపాధి హామీ కులీలకు రోజు కూలి 600/-రూ లు, సంవత్సరంలో 200రోజులు పనులు కల్పించాలి,పని ప్రదేశాల్లో నీడకోసం టెంట్లు, మంచినీళు ,,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తూ బహిరంగ సభలో ప్రజలు,ఉపాధి కూలీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వాకిటి బాబు, డి సురేష్, వి రాజు, అంజప్ప, శెట్టి శివప్ప శెట్టి, వెంకటేష్ ,పంతికి వెంకటేష్, ఎల్లప్ప, పల్లె నర్సప్ప, పామకోల సాదు నరసప్ప, ఎస్ఎఫ్ఐ నాయకులు నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి పారవశ్యంతో సయ్యద్ సదరుద్దీన్ షా ఖాద్రి ఉర్సు

**ఘనంగా గందోత్సవం**

**అలరించిన ఆధ్యాత్మిక ఖవ్వాలి**

**ఫాతీహా ఖాని,అన్నదానం**

**దీపారాధన,అన్నదానం**





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 23(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ పట్టణంలోని నాగనూలు రోడ్డునగల హజ్రత్ సయ్యద్ సద్రుద్దీన్ షా ఖాద్రీ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు భక్తి పారవశ్యంతో ఘనంగా నిర్వహించారు. దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి ఆధ్వర్యంలో నిర్వహించిన గంధోత్సవంలో హైదరాబాద్ దర్గా హజ్రత్ సుల్తాన్ అలీషా సాహెబ్ తనయులు ఆధ్యాత్మిక గురువులు నిజాం బాబా గందోత్సవం అనంతరం దర్గా లో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. మహబూబ్ సుభాని వీధి లోని షేక్ నిరంజన్ నివాసం నుంచి గంధం బయలుదేరి పట్టణ ప్రధాన రహదారి గుండా నాగనూలు రోడ్డుకు చేరుకొని గంధం హజరత్ సయ్యద్ షా రహమతుల్లా అలై దర్గాకు వందలాదిమంది భక్తుల ఆధ్యాత్మిక ప్రవచనాలు మధ్య ఘనంగా నిర్వహించారు.గంధం అనంతరం దర్గాలో పూలు,చాదర్ల సమర్పణ ప్రత్యేక భక్తి కార్యక్రమాలతో పాటు ఫాతిహాలు అనంతరం ఖవ్వాలి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దర్గా ముతవల్లి షేక్ ఫహీమొద్దిన్ చిస్తిఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.భక్తులకు అన్నదానం నిర్వ ఉంచారు. అన్నదాన కార్యక్రమంలో వంద లాదిమంది భక్తులు పాల్గొన్నారు.బుధ వారం రోజు దర్గా వద్ద చిరాగా (దీపోత్సవం)తో పాటు ధార్మిక,ఆధ్యాత్మిక,అన్నదాన కార్ర్యమాలు దర్గా ముతవల్లి షేక్ ఫహీముద్దీన్ చిష్తి ఉల్ ఖాదిరి భక్తి ప్రవచనాల మధ్య ప్రత్యేక ప్రార్థనలు ఖాతము ఉల్ ఖురాన్ అనంతరం మూడు రోజులపాటు నిర్వహించిన ఉర్సు ఉత్సవాలు ముగిసాయి.

**రాష్ట్ర స్థాయి ర్యాంక్‌లతో..**

# మెరిసిన రావూస్ కాలేజీ విద్యార్థులు

**ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు బోధించడం వల్లే సాధ్యం**

**విద్యార్థుల ర్యాంక్‌లతో లెక్చరర్‌ల కృషి ఫలించింది**

**కళాశాల ప్రిన్సిపల్ ఇ రామ్ కుమార్**





**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 23 జనంసాక్షి**
ఇంటర్మీడియట్ ఫలితాలలో తెలంగాణ రాష్ట్ర ర్యాంకులతో సత్తా చాటి వనపర్తికి ఘన కీర్తిని రావుస్ కళాశాల విద్యార్థులు అందించారని, రావూస్ కళాశాల ప్రిన్సిపాల్ ఇ. రాంకుమార్ మేనేజ్మెంట్ సభ్యులు ఏ,శ్రీనివాస్ పి. అమరేందర్ రెడ్డి, బి. రమేష్ రెడ్డి, కె, శ్రీనివాస్‌లు తెలిపారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో సందడి మాధవి 994 మార్కులు, కె. హర్షవర్ధన్ 991, బి. గాయత్రి 990, బైపీసీలో వై.మనీషా 990, సీఈసీలో మూలరాళ్ల రవి 929 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఎంపీసీలో బి. సంతోష్ నాయుడు 468, ఎం.అక్షయ, రిమసా బేగం 467, ఎం.హషితాశ్రీ, రాకేశ్ 466 మార్కులు, బైపీసీలో టి. రాధ, కె.దేవిక 435, గోవిందమ్మ434, గీతాంజలి 433 మార్కులు సాధించారని తెలిపారు. సీఈసీలో ఫరూఖ్ ఖాన్ 483, ఎంఈసీలో ఆయేషా బేగం 487 మార్కులు సాధించినట్లు తెలిపారు. కాలేజీ టాపర్లను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ప్రణాళిక బద్ధంగా విద్యను అందించడంతో ఈ ర్యాంకులను సాధించామని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అన్ని చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నామని వారు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మంచి బోధన అందించడమే లక్ష్యంగా ఈ కళాశాలను స్థాపించామని అందుకు అనుగుణంగానే ప్రతి సంవత్సరం మంచిర్యాంకులతో రాష్ట్రంలోనే గుర్తింపు తెస్తున్నారన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తికి విద్యాపరంగా మంచి గుర్తింపు ఉందని, ఈ ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలోనే విద్యా పర్తి గా పిలువబడే వనపర్తికి విద్యార్థులు మంచి పేరు తీసుకురావడం సంతోషం గా ఉందన్నారు. విద్యార్థులను కళాశాల లెక్చరర్లు సిబ్బందిని విద్యార్థుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించారు.

# బిఆర్ఎస్ పాతికేళ్ల పండుగను జయప్రదం చేయాలి

**బిఆర్ఎస్ మండల యువ నాయకుడు శివరాజ్ పాటిల్**

**కృష్ణ, ఏప్రిల్ 23 (జనం సాక్షి):** బిఆర్ ఎస్ రజతోత్సవ మహాసభకు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణ మండలం పరిధిలో అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలనీ కృష్ణ మండలం బిఆర్ఎస్ యువ నాయకుడు గురజాల శివరాజ్ పటేల్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ ఎస్ రజతోత్సవ సభ చారిత్రకమైనదనీ, ఉద్యమ సమయంలో ఎప్పుడు బహిరంగ సభలకు కేసీఆర్ పిలుపునిస్తే లక్షలాదిగా ప్రజలు తరలి వస్తారని అందుకు కేసిఆర్ పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసమే కారణమని అన్నారు. గడిచిన 16 నెలలు కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో ప్రజలను మోసం చేస్తూనే ఉన్నదని ఆరోపించారు. తెలంగాణ ప్రజల ప్రయో జనాలకు భిన్నంగా వ్యవహరించడం కాంగ్రెస్ నైజం అన్నారు. ప్రజలు మెచ్చుకునే రీతిలో కేసీఆర్ కాళేశ్వరం కట్టి తెలంగాణలో సాగు తగునీటికి కొదవ లేకుండా చేశారని ఫలితంగా అద్భుతమైన పంటలు చూశారని గుర్తు చేశారు. పోయింది అధికారం మాత్రమేనని ప్రజల గుండెల్లో ఇంకా గులాబీ జెండానే ఉన్నదన్నారు. బిఆర్ఎస్ 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గుర్తు చేశారు. కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకువస్తే ప్రజలకు మంచి రోజులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు, పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ మహా సభకు అన్ని వర్గాల ప్రజలు రావాలని కోరారు.



## తీవ్రవాదులది పిరికిపంద చర్య: పోషల్ వినోద్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** కాశ్మీర్ లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పైశాచికంగా ఒక్కొక్క హిందువులను హత్య చేయడం పిరికి పంద చర్య అని నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొంటూ హత్యా కాండను తీవ్రంగా ఖండించారు. మరీ మతం కనుక్కొని చంపడం భారతదేశంలోని ప్రతి పౌరుని హృదయం కలచివేసిందని దుశ్చర్యను భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ తీవ్రంగా ఖండిస్తుందనీ అన్నారు. అభం శుభం తెలియని చిన్న కుర్రాడు అని తెలిసి కూడా తండ్రిని చంపి ఆ కుర్రాన్ని అనాధను చేయడం ఒక సంఘటన అయితే కొత్తగా పెళ్లి చేసు కుని కాశ్మీర్ అందచం దాలను తిలకించడానికి వెళ్లిన నూతన జంట లో భర్తను చంపి భార్యకు తీవ్ర క్షోభ ను మిగిల్చిన ఘటన ఇంకొకటనీ ఇలా దాదాపు 30 మంది దాకా పర్యాటకులను మతం అడిగి మరి చంపిన ఆ తీవ్రవాదులను పట్టుకొని బహిరంగంగా ఉరితీస్తేనే చంపబడ్డ వారి కుటుంబాలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. భారత ప్రభుత్వం ప్రతీకార చర్య తప్పక తీసుకుంటుందని పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. బాధితుల కుటుంబాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలివాలనీ కోరారు.



## ఘనంగా ఎమ్మెల్యే శ్రీహరి వివాహ వార్షికోత్సవ వేడుకలు



**మక్తల్, ఏప్రిల్ 23(జనంసాక్షి) :** అందరివాడు, స్థానికుడు, తమ ఇంట్లో ఒకడిగా పిలిపించుకుంటున్న మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, సతీమణి వాకిటి లలిత 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పట్టణం లోని స్థానిక పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతుల పేరు మీదుగా అర్చన కార్యక్రమం నిర్వహించిన పూజారులు, వారి ఇంటి దైవం ఆంజనేయస్వామి దీవెనలు చల్లగా ఉండాలని కోరుతూ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.. ఎమ్మెల్యే దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## డిజేకు ఘనస్వాగతం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (జనం సాక్షి)** నారాయణపేట జిల్లా కోర్టుకు నూతనంగా జిల్లా జడ్జిగా వచ్చిన బోయ శ్రీనివాస్‌కు బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మంచిర్యాల నుంచి బదిలీలో భాగంగా జిల్లా కోర్టుకు వచ్చిన జిల్లా జడ్జి బోయ శ్రీనివాస్ కు నారాయణపేట బార్ అసోసియేషన్ దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ,ప్రధాన కార్యదర్శి చెన్న రెడ్డిలు మొక్క ఇచ్చి స్వాగతం పలికారు ఈ కార్యక్రమం నాయ్య వాదులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలి

**- సిఐటియు నాయకులు మహమ్మద్ అలీ**

**మద్దూరు ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** అంగన్వాడి కేంద్రాలకు మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ నారాయణపేట జిల్లా కలెక్టరేట్ దగ్గర ధర్నాకు ఏప్రిల్ 24న జిల్లాలో ఉన్న అంగన్వాడి టీచర్లు, మినీ టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో హాజరు కావాలని సిఐటియు మద్దూర్ ప్రాజెక్టు నాయ కులు మొహ్మద్ అలీ పిలుపునిచ్చారు. బుధ వారం ఐసిడిఎస్ మద్దూర్ ప్రాజెక్టు కార్యాల యంలో వినతి పత్రం అందచేసి ఆయన మాట్లాడుతూ మద్దూర్ ప్రాజెక్టు అంగన్వాడీ మరియు మినీ టీచర్లు, హెల్పర్లు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో రావాలని కోరారు. మే నెల మొత్తం ఎండలు తీవ్రంగా ఉంటాయని, వడదెబ్బ వల్ల పసి పిల్లలు అస్వస్థకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. విద్యా శాఖలో పాఠశాలలకు వేసవి సెలవులను అమలు చేస్తున్నారని, మరి అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ల ముందు తెలం గాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 24న ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.



## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన భీమ లక్ష్మణ్ ముదిరాజ్

**చేర్యాల ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు భీమ లక్ష్మణ్ ముదిరాజు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్ళడంతో వాటిని క్షుణ్ణంగా విని, అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాక, ముదిరాజుల కులానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని స్పష్టంగా తెలియజేసినట్లు తెలిపారు.






## మురహరిదొడ్డి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**కృష్ణ, ఏప్రిల్ 23 (జనం సాక్షి):** మండల పరిషత్, మురహరిదొడ్డి పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఈరన్న మాట్లాడుతూ పిటిఎమ్ సమావేశంలో సూచించిన అంశాలతో, రేపటి నుండి వేసవి సెలవులు కావడంతో మీ మీ పిల్లలను ఇంటి దగ్గర కూర్చోబెట్టి పిల్లల చేత వారికిచ్చిన ఇంటి పనిని చేయించాలని సూచించారు. పిల్లలను ఎండకి తిరగని వ్వకుండా ఇంట్లోనే కూర్చోబెట్టి వారిచే డ్రాయింగ్ లేదా హ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్మెంట్ కోసం రోజు రెండు పేజీలు తెలుగు, ఇంగ్లీష్ రాయించాలని చెప్పారు. ఇంటిదగ్గర పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వకూడదని అదేవిధంగా టీవీ సీరియల్‌లకు పిల్లలను దూరంగా ఉంచాలని చెప్పారు. తరగతి వారిగా విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో ప్రోగ్రెస్ కార్డులను ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు తగు సూచనలు చేశారు. తల్లిదండ్రుల సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ పార్వతమ్మ, ఉపాధ్యాయులు యం.ఆర్. అజయ్ కుమారి, ఆకాంక్ష, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోగ్రెస్‌ల పంపిణీ



**కృష్ణ, ఏప్రిల్ 23(జనం సాక్షి):** మండలంలోని శ్రీ జ్ఞాన సంఘం హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు ప్రోగ్రెసివ్ కార్డ్ సర్టిఫికెట్లు పంపిణీ చేసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ శివరాజ్ పాటిల్, సంస్థ వ్యవస్థా పక అధ్యక్షులు, విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల విజ్ఞానం, కృషి, భవిష్యత్తు విజయాలపై తన అభినందనలు వ్యక్తం చేశారు. ప్రోగ్రెసివ్ కార్డ్ సర్టిఫికెట్లు అందించారు. అనంతరం, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా సన్మానించారు, విద్యార్థుల విజయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంలో, విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, తమ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆర్థిక సాయం



**రేవల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** గోపాల్ పేట్ మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీ కి చెందిన యాపచెట్టు సదానందం అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ తక్షణమే స్పందించి, బాధితుడి భార్యకు 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాపచెట్టు ఓంకార్, రాజశేఖర్, యాపచెట్టు సామేల్, దేవన్న, రాజన్న, స్వామి, ప్రకాశ్ పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

- ఆకునూరు పాఠశాలలో ఏపీసీ సమావేశం



**చేర్యాల ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** వేసవి సెలవుల్లో పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు లు మేడిచెల్మి అయోధ్య తెలిపారు. అకు నూరు గ్రామంలోని స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యా యుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యా యులు అయోధ్య, ఏపీసీ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పిల్లలను బయట ఎక్కువగా తిరగనివ్వకుండా చల్లటి ప్రదేశంలో ఉండేటట్లు చూడాలన్నారు. బావులు, చెరువుల వద్దకు పిల్లలు ఈతలకు వెళ్లకుండా చూడాలన్నారు. పెద్దలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వార్షిక పరీక్షల రిజల్ట్ పై విద్యార్థుల ఉత్తీర్ణతను తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, రాజయ్య, సరోజినీ దేవి, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు సంపత్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రెండు అల్మారాలు అందజేత



**బిజినేపల్లి ఏప్రిల్ 23 జనం సాక్షి :** మండలంలోని గౌరారంలోని ప్రభుత్వ పాఠశాలకు 2 అల్మారాలను, విద్యార్థులకు టైలు, బెల్ఫ్, ఐడెంటికార్డుల నోటుపుస్తకాలను గ్రామ యువకులు అనేమోని శ్రీశైలం, పెరుమల ప్రశాంత్, కమండ్ల నాగరాజు, మారేపల్లి వెంకటేష్, సయ్యద్ షరీఫ్ ఆర్థిక సాయంతో బుధవారం అందించినట్లు ప్రధానోపాధ్యా యుడు వేణు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటారని వారికి దాతలు ముందుకు వచ్చి సహాయ సహాకారాలు అందించడం హర్షనీయమన్నారు. ఈసందర్భంగా దాతలను విద్యార్థులతో కలిసి ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లక్ష్మి, పేరెంట్స్ కమిటి చైర్మన్ పెరుమాండ్ల ఆశమ్మ, గ్రామస్తులు సాధిక్ పాష, మైబును, పరుశరాములు. రమేష్నాయక్, పాండు నాయక్, ఆంజనేయులు, శంకరాచారి, రవినాయక్ తదితరులు ఉన్నారు.

## జనసేన పార్టీలో చేరికలు

**మక్తల్, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు చందాపుర్ గ్రామంలో జనసేన పార్టీ మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున జనసేన పార్టీలోకి జన సైనికులను వీర మహిళలు చేశారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. డాక్టర్ కలాల్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంలో తన వంతు కృషి చేస్తానని అన్నారు. మక్తల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోని పవన్ కళ్యాణ్ అభిమానులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చిన వారు స్వచ్ఛందంగా పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ రానున్న స్థానిక ఎన్నికలలో గట్టి పోటీ ఇవ్వబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కలల్ రామన్ గౌడ్, దండు బాల్ రెడ్డి, పాల్గొన్నారు.




# చట్టాల మీద అధీకృత డీలర్లకు అవగాహన

**జహీరాబాద్,ఏప్రిల్ 23(జనం సాక్షి):**

బుధవారం రంజోల్ రైతు వేదికలో, డివిజన్ పరిధిలోని అధీకృత డీలర్లకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులపై చట్టపరమైన అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు భిక్షపతి పాల్గొని వివరాల్ని అందించారు. వర్షాకాలం నేపథ్యంలో, ప్రభుత్వానికి అనుగుణంగా నిర్ణయించిన ధరలకంటే అధికంగా విక్రయాలు జరిగితే, సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికలు, నిల్వల వివరాలు స్పష్టంగా ఉండాలని, అలాగే రోజు రోజుకు అమ్మకాలు మరియు కొనుగోళ్ల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకే ఎరువులు ఇస్తామని డీలర్లు చెబితే, కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాంటి అనుభవాలను రైతులు వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు




తెలియంజేయాలన్నారు. మండలంలోని అన్ని దుకాణాలను అధికారులు ప్రతి రోజు తనిఖీ చేస్తారని చెప్పారు. ప్రస్తుతం మండలంలో ఎరువులు, విత్తనాల కొరత లేదని, రైతులకు రశీదు ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు. అందుకున్న రశీదును పంట కాలం ముగిసే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు లావణ్య, వెంకటేశ్వర్లు, అభినాష్ వర్మ, హసునుద్దీన్, వినోద్ కుమార్, స్థానిక విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## పేటలో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** నారాయణపేట పట్టణంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు బుధవారం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం పోరాటంలో అహింస, శాంతి సిద్ధాంతాలతో స్వతంత్రం తెచ్చిన మహనీయులలో మొట్టమొదటి వ్యక్తి అయిన, బాపూజీ ని,రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ను కూడా అసత్య ప్రచారాలతో, నీచంగా, అవమానపరిచేలా, మాట్లాడు తున్న బిజెపి నాయకులు మాట్లాడుతున్నారని అన్నారు. స్వతంత్ర పోరాటంలో మీసమెత్తు పోరాడని కనీసం మాట్లాడని బిజెపి పార్టీకి, తగిన గుణపాఠం తెలిపేం దుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని కోరారు. స్ఫూర్తినందించిన బాపూజీ, అంబేద్కర్ జీవిత చరిత్రను పోరాట పటిత్వాన్ని, ఆదర్శాన్ని తెలుపుతూ చైతన్యం చేయడం జరుగుతుందని అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, మనోహర్ గౌడ్ వకీల్ సంతోష్ తెలిపారు. బాపూజీ, అంబేద్కర్, చిత్రపటాలను భారత రాజ్యాంగ పుస్తకాన్ని చేత పట్టి, ఒకటో వార్డు పురవీధు గుండా గడపగడప తిరుగుతూ ఆ మహనీయుల జీవిత చరిత్రను ఇప్పటి స్థితిగతులను బేరేజు చేస్తూ తయారుచేసిన కరపత్రాలను చేత పట్టి ,ర్యాలీ నిర్వహించారు. సుభాష్ రోడ్ లోని స్వతంత్ర పోరాట వీరుడు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల తో నివాళులర్పించి ఆ మహనీయుడి విగ్రహం ముందు జై బాపూజీ.. జై భీమ్.. జై సంవిధాన్ ప్రతిజ్ఞ పూనారు.

### ఒకటో వార్డు కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

అలాగే నగర శాఖ అధ్యక్షుడు సలీం ఆధ్వర్యంలో ఒకటో వార్డు కాంగ్రెస్ కమిటీను ఎన్నుకున్నారూ. ఒకటో వార్డు అధ్యక్షునిగా మసీ పవన్, వైస్ ప్రెసిడెంట్ గా దేవనూర్ కృష్ణ, మహమ్మద్ మాజీద్, ప్రధాన కార్యదర్శిగా జాజపూర్ రవి (చింటూ), కార్యదర్శిగా అనసరం బాల్రెడ్డి, బోగం శీను పబ్లిసిటీ ఇన్చార్జ్ గా గజ్జలి బాలరాజ్, క్రియాశీల సభ్యులుగా బండి గోపాల్ రెడ్డి, వకీల్ సంతోష్, గజ్జలి బాలప్ప, సరాఫ్ నాగరాజ్, ప్రశాంత్ ఇతరత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలు

**వెల్దుర్తి ఏప్రిల్ 23 జనం సాక్షి,**

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఐకెపి భవనంలో బుధవారం ఘనంగా పోశం పక్వాడ్ పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ గ్రామాన ప్రతి తల్లిదండ్రులకు తెలుపాలని వెల్దుర్తి ఎంపీడీవో ఉమారాణి తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ గా ఉన్నప్పుడు లింగ నిర్ధారణ పరీక్షలు చేసి ఆడ శిశువుగా నిర్ధారణ అయితే గర్భంలోనే ఆశీస్సులు వధిస్తున్నారని అలా కాకుండా లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా చూడాలని అంగన్వాడి టీచర్లకు వారు సూచించారు. ముఖ్యంగా గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం క్రమం తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో తీసుకోవాలని వైద్య



అధికారిని శిరీష తెలిపారు. పౌష్టికాహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ఆమె సూచించారు. విధుల్లో ప్రతిభ కనబరిచిన ఉత్తమ టీచర్లకు మెమొంటోలతో అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమారాణి, వైద్యాధికారిని శిరీష అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి పాల్గొన్నారు.

## దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు



**- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి**

**బిజినేపల్లి ఏప్రిల్ 23 జనం సాక్షి :**

అన్నదాతలు పండించిన పరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి తూకాల్లో, చెల్లింపుల్లో మోసపోవద్దని ఎమె ల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి పీఏసీఎస్ చైర్మన్ నాయినోళ్ల బాల్ రాజు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం వరికి కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందని అన్నారు. ప్రైవేట్ వ్యాపారులకు దాన్యం విక్రయిస్తే సకాలంలో నగదు చెల్లించకపోవడంతో పాటు తూకాల్లో మోసం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రభుత్వం ఐకేపీ, పీఏసీఎస్ల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం ఇచ్చే లబ్ధిపొందాలని సూచించారు. అలాగే ప్రైవేట్ వ్యాపారులు రైతుల నుంచి దాన్యం సేకరిస్తూ మోసాలకు పాల్పడినట్లు గుర్తిస్తే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆకాల వర్గాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తారని రైతులు భయపడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్ప, ఏవో నీతి రెడ్డి, ఏఈవో కళ్యాణి, పీఏసీఎస్ సీఈవో రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్లు జిల్లెల నవీన్ రెడ్డి, వెంకటస్వామి, ఉశన్న, సత్యనారాయణ రెడ్డి, రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, డీసీసీ ఉపాధ్యక్షులు బంగారి పర్వతాలు, ముక్తార్, రాగి మదుసూదన్ రెడ్డి, మాన్యనాయక్, వెంకటేష్ గౌడ్, సైదులు తదితరులు ఉన్నారు.

# పేదలకు అండగా ప్రభుత్వం

**- ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి**

**బిజినేపల్లి ఏప్రిల్ 23 జనం సాక్షి :** రాష్ట్రంలోని సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా పాలన ప్రభుత్వం పేదలకు అన్ని విధాలా అండగా ఉంటుందని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారంమ సఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 46 మంది లబ్దిదారుల కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల పక్షపాతిగా వ్యవహరిస్తునట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువశక్తి ద్వారా చిన్న చిన్న వ్యాపారులు చేసుకునే వారికి ఆర్థిక సాయం అందించేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇంటింటికి ఉచిత విద్యుత్, ఫ్రీబస రూ. 2 లక్షల రుణమాఫి, రైతు భరోసా వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరో పక్క లక్ష ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపట్టినట్లు పేర్కొన్నారు. రాబోయ్యే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన అన్ని హామలు అమలు చేసి ప్రజా పాలన సాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకటస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మిద్దె రాములు, తహసీల్దారు శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్ప, రాగి మధుసూదన్ రెడ్డి, ద్రశేఖర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బంగారి పర్వతాలు, సైదులు, వెంకటేష్ గౌడ్, ఎద్దుల శ్రీకాంత్, రామకృష్ణ, మస్కూరి బంగారయ్య, హనుమంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## వరి ధాన్యం కొనుగోలులో అలసత్వం వద్దు

**: జిల్లా పర్యాటక అధికారి నరసింహా**



**వీపనగండ్ల, ఏప్రిల్ 24 (జనం సాక్షి )**
వీపనగండ్ల పరిధిలోని కల్వరాల గ్రామంలో మహిళ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల ధాన్యం కొనుగోలులో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని మార్కెట్ కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి ప్రభుత్వానికి అందజేయాలని మహిళా సంఘం సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు రావుల నారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎస్ రవీందర్ రెడ్డి, వెంకట రాజయ్య, మండల మహిళా సమాఖ్య ఏపీఎం బుచ్చన్న, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు, బుక్ కీపర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతులు ప్రారంభం



**మక్తల్, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులకు ఐఐటి, నీట్ డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రామ్ లాల్ హాజరై డిజిటల్ తరగతులను ప్రారంభించారు. మ్యాక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యల గురించి, కాంపిటేటివ్ పరీక్షల గురించి, ఆన్లైన్ పరీక్షలలో స్పెక్ట్రోపి కంపెనీకి చెందిన కృష్ణ విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ గౌడ్, పాఠశాల యజమాన్యం తిరుపతిరెడ్డి, సత్తర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన విశ్వశాంతి కళాశాల విద్యార్థులు

**- అభినందించిన ఆస్పరి మురళీధర్ రెడ్డి**



**మానవపాడు, ఏప్రిల్ 23 (జనం సాక్షి)**
ఉండవల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలోని.. విశ్వశాంతి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా విశ్వశాంతి విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఆస్పరి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ లో కే హారిక 459/470 నీలిపల్లి, బి గీత 455/470 ఇటిక్యాలపాడు, ఎం లిఖిత 454/470 ఎల్కూరు,ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో ఐశ్వర్య 434/440 అలంపూరు,తన్వీర్ 430/440 అలంపూర్, కే మౌనిక 413/440 గట్టు, ఇంటర్ సెకండియర్ ఎస్ మదియా 987/1000 బైపిసి, ఉండవెల్లి,షేక్ సనా 974/1099 ఎంపీసీ బైరాపురం,లక్ష్మీ ప్రియా 966/1000 ఎంపీసీ జల్లాపురం,ఈ కల్పన 965/1000 ఎంపీసీ నసనూరు,965/1000 ఎంపీసీ అలంపూర్ చౌరస్తా 964/1000 ఎంపీసీ నవదీప్ ఇటిక్యాలపాడు వీరంతా ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు అని విశ్వశాంతి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆస్పరి మురళీధర్ రెడ్డి బుధవారం తెలిపారు.

## ముష్కరుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ సాగర్**



**మక్తల్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ముష్కరుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న జమ్మూకాశ్మీర్ ఆనంతనాగ్ జిల్లాలోని పహల్ గామ్‌లో పర్యటకులపైన జరిగిన మారణ హెూమం సహించారాని నేరం ఉగ్రవాదులు పర్యటకులలోని ఒక వర్గాన్నే టార్గెట్ గా చేస్తూ చంపివేయటం దారుణమైన చర్య అన్నారు. 370 ఆర్టికల్ తర్వాత పర్యాటక కేంద్రంగా రోజు రోజుకు అభివృద్ధి చెందటాన్ని జీర్ణించుకోలేకనే ఈ నరమేధాన్ని సృష్టించారు. ఉగ్రవాదాన్ని ప్రేపిస్తున్న పాకిస్థాన్‌కు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం నాయకులు శివ, భరత్ సాగర్, రామకృష్ణ, విజయ్, పృథ్వి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలు




**- విద్యార్థులకు సైకిల్లు పంపిణీ**

**పారిశుద్య కార్మికులకు దుస్తులు పంపిణీ**

**జడ్చర్ల, ఏప్రిల్ 23 (జనం సాక్షి):**
బిఆర్ఎస్ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం రాజాపూర్ మండల కేంద్రం జెకె ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని దోండ్లపల్లి ఎంపిటీసిగా రాజకీయ ఆరంగ్రేటం చేసిన చించోడ్ అభిమన్యు రెడ్డి అనతి కాలంలోనే జడ్చర్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ యువనేతగా సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందుతున్న అభిమన్యు రెడ్డి జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల పారిశుద్య కార్మికులకు దుస్తులు పంపిణీ, రాజాపూర్, బాలానగర్, జడ్చర్ల మండలాల పరిధిలోని ప్రభుత్వ బడులలో 10వ తరగతి చదివే విద్యార్థినులకు సైకిల్లు పంపిణీ చేశారు. ముందుగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో బిఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి రాజకీయంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజా సేవలో ముందుకు సాగుతూ రాజాకీయంగా, సమాజిక సేవా పరంగా వారి నాయనమ్మ చించోడ్ రేణుకాదేవి పేరు మీద ఆర్థిక సహాయం అందించడం మొదలు పెట్టిన నాటి నుండి నేటి వరకు కోనసాగిస్తున్న నాయకుడు అభిమన్యు రెడ్డి అని కొనియాడారు.

తన పుట్టినరోజు సందర్భంగా వికలాంగులకు, మహిళాలకు, విద్యార్థులకు ఎదో ఒక సాయం చేయడం ఆయనకు ఉన్న ఊదార స్వభావం తెలుపుతుందని ప్రశంసించారు. అభిమన్యు రెడ్డి అంటే ఆదుకునే వాడని ప్రజల మనసులో నిలిచిపోయిన వ్యక్తి అని అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పలు కూడళ్లలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కౌన్సిలర్లు, ప్రశాంత్ రెడ్డి, బుక్క మహేష్, నాయకులు ప్రణీల్ చందర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, అభిమన్యు యువసేన సభ్యులు పాలమోని లింగం ముదిరాజ్, హాథిరామ్, సురేష్, రామకృష్ణ గౌడ్, నజీమ్, వెంకటయ్య గౌడ్, జనార్ధన్ గౌడ్, యాదగిరి, శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

**- పశు వైద్యాధికారి పి. శ్యామ్ సుందర్**

**వెల్దండ ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** పశువులకు టీకాలు వేయించాలని పశు వైద్యాధికారి పి.శ్యాంసుందర్ అన్నారు. బుధవారం నాడు వెల్దండ మండలం లాల్ తండా, ఎంజి కాలనీ తండా, మర్రిగుంత తండా లోని పశువులకు గాలి కుంటు వ్యాధి రోగ నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో రైతులు, పశువైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, ఫణిందర్ రెడ్డి, శ్రీను, తిరుపతయ్య, గోపాలమిత్రలు బాలు, మొగులయ్య, సాయిబాబా, విజేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో తక్కశిల స్వప్న ప్రభంజనం

**మానవపాడు, ఏప్రిల్ 23(జనం సాక్షి)**



ఉండవెల్లి మండల పరిధిలోని,తక్కశిల గ్రామానికి నరసింహ- శంకరమ్మల కుమార్తె డి స్వప్న, అల్లంపూర్ గురుకుల గర్ల్స్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసింది. మంగళవారం వెలువడిన ఫలితాలలో 979 మార్కులు సాధించి బైపీసీలో కాలేజీ టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా జనం సాక్షి దినపత్రిక సంప్రదించగా ఆ కాలేజీలో చక్కని వాతావరణముందని మేడం వారు అందించిన సహకారం ఎంతో మరువలేనిదని, నీట్‌లో మంచి ర్యాంక్ సాధించి డాక్టర్ కావడమే నా లక్ష్యం అని అన్నది. గ్రామానికి చెందిన స్వప్న మంచి మార్కులు సాధించడంతో గ్రామ పెద్దలు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండాలి

**- ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు**



**మక్తల్, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
రబీ సీజన్లో నారాయణపేట జిల్లా లోకి పోరుగు రాష్ట్రం నుండి అక్రమంగా వరి ధాన్యం రాకుండా ఉండేందుకు ఉట్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలో బార్డర్లో ఏర్పాటుచేసిన సమీస్తాపూర్ చెక్పోస్టును యస్ ఐ కృష్ణంరాజు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చెక్ పోస్ట్ దగ్గర విధులు నిర్వర్తించే పోలీసు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాలోకి వరి ధాన్యం రాకుండా చూడాలని ప్రతి వాహనానీ తనిఖీ చేస్తూ వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వరి ధాన్యం వాహనాలు వస్తే రెవెన్యూ అధికారులకు అప్పగించాలని లేదా వాహనాలను తిప్పి పంపియాలని సూచించారు. చెక్పోస్ట్ దగ్గర అప్రమత్తంగా ఉండి వచ్చి పోయే వాహనాలను జాగ్రత్తగా గమనిస్తూ వాహనాలను తనిఖీ నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్‌కు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బిదెగేలి శ్రీనివాస్**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, (జనం సాక్షి):**

ధన్వాడ పంచాయితీ కార్యదర్శి అవినీతి పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ కంఠం భూములలో ఇండ్ల నిర్మాణా నికిఅక్ర మంగా, అనుమతులు మంజూరు చేస్తూ కబ్జా దారులకు వంత పాడుతూ అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. తక్షణమే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ కంఠం భూముల అనుమతుల కోసం అక్రమా లకు పాల్పడుతూ లక్షల్లో వసూళ్లు చేస్తున్నాడని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన ప్రజల పట్ల దుసురుగా ప్రవర్తిస్తూ, విధుల పట్ల నిర్లక్షం వహిస్తూ ఇష్టా రాజ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ

**బిజినేపల్లి ఏప్రిల్ 23 జనం సాక్షి :**
మండలంలోని ఎంఈవో కార్యాలయంలో 46 ప్రభుత్వ పాఠశాల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంటచేసేందుకు అవసరమైన సామాగ్రిని బుధవారం తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీఓ కతలప్పలతో కలిసి పంపిణీ చేసినట్లు ఎంఈవో రఘునాథ్ శర్మ తెలిపారు. గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సామాగ్రిని ప్రభుత్వం విడతల వారీగా అం దజేసినట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సామాగ్రిని అందజేసి సంబంధిత వంట ఏజెన్సీల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన వంటను వడ్డించాలని సూచించారు. అన్ని పాఠశాలలకు కలిపి 186 పెద్ద గిన్నెలు, 131 బేసన్లు, 232 స్టీల్ బాక్సులు, 125 స్టీల్ బకెట్స్, 209 స్పూన్లు, 46 చొప్పున సాంబారు గంట్టెలు, కూర గంట్టెలు, కప్ గీరులు ప్రభుత్వం సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానో కృష్ణ, బాస్కర్ రెడ్డి, ప్రభాకర్, పీఈటీ సరిత, సీఆర్పీలు మల్లేష్, శేఖర్, సాంబశివుడు, రామస్వామి, ప్రభాకర్, మిద్దె బాలయ్య, రంజిత్, తిరుపతి తదితరులు ఉన్నారు.



# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక




**జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 23 (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. బుధవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియపై సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుపేద అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించాలని అధికారులను ఆదేశించారు. యల్ -1 జాబితాలో ఉన్న 50 వేల మంది లబ్ధిదారుల నుండి నియోజక వర్గానికి 3500 చొప్పున ఏడు వేల లబ్ధిదారులను ఎంపికను పారదర్శకంగా చేయాల్సి ఉందని, ఇందుకు జిల్లా స్థాయి స్పెషల్ ఆఫీసర్లను మించడం జరిగిందని అన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తిచేయాలని అన్నారు.5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న 20 మందికి లబ్ధిదారులకు ఇటీవలే మొదటి విడతగా లక్ష రూపాయలు చొప్పున నిధులు విడుదల చేశామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 మంది లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి 200 దరఖాస్తులకు ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందని, ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల జాబితా ప్రత్యేక అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. ఏప్రిల్ 30 లోపు ఫీల్డ్ వెరిఫికేషన్‌ను పూర్తిచేసి,అర్హులైన వారినే తుది జాబితాలో ఎంపిక చేయాలని ఆదేశించారు. గ్రామాలు, వార్డుల్లో గతంలో నిర్మించి మధ్యలో వదిలేసిన గృహాలను ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేర్చవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడు గులకు మించకుండా నిర్మాణం పనులను చేప ట్టాలన్నారు. ప్రత్యేక పర్యవేక్షణ కొరకు గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు అదనపు కలెక్టర్లను నియమించడం జరిగిందని తెలిపారు. నిర్మాణ దశలను బట్టి దశలవారీగా లబ్దిదారులకు ప్రతి సోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు గ్రామ కార్యదర్శి యాప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ మేరకు అధికారులు సమన్వయంతో పనిచేసి ఇండ్ల నిర్మాణాలు మే మాసాంతం వరకు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలి టీలలో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎల్.ఆర్. ఎస్. గడువు ఈనెల 30వ తేదీన ముగుస్తుందని, గడువు పెంచే అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ఇప్పటికే 25 శాతం రేబేట్ కింద డబ్బులు కట్టిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారు లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి చట్టంతో రైతులకు అవగాహన సదస్సు

**- పాల్గొన్న నాగర్ కర్నూల్ జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి**

**ఉర్కొండ, ఏప్రిల్ 23, ( జనం సాక్షి ) :**
భూసమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వములో మంచి రోజులు వచ్చాయని , భూభారతి తో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, మండలంలోని రైతులు అవకాశాన్ని వినియోగిం చుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు విప్లవాత్మకమైన "భూ భారతి చట్టం"ను రూపొం దించిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూ సంబంధిత సమ స్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపా రు. భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిం దన్నారు. ఎంతో మంది మేధావులు, అధికారులు భూభారతి చట్టానికి రూపకల్పన చేశారని వివరించారు. గతంలో సరైన రిజిస్ట్రేషన్ లేకుండా జరిగిన సాధాబైనామా లావాదేవీలకు ఈ చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన వారు నిర్దేశిత ప్రక్రియ ద్వారా తమ సాధా బైనామాలను క్రమబద్ధీకరించుకోవచ్చునని సూ చించారు. అంతేకాకుండా, వారసత్వ భూముల విషయంలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



తీసుకుంటోందని అన్నారు. భూ సమస్యకు సంబంధించి తహశీల్దార్ స్థాయిలో పరిష్కారం లభించని పక్షంలో, బాధిత పక్షం ఆర్.డి.ఓ (రెవెన్యూ డివిజనల్ అధికారి), జిల్లా కలెక్టర్, లేదా సి.సి.ఎల్.ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) లకు వరుసగా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ అప్పీల్ ప్రక్రియ కూడా నిర్దిష్ట కాల పరిమితిలో పూర్తి చేయబడుతుందని జిల్లా కలెక్టర్ వివరించినారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరింత పారదర్శకత మరియు కచ్చితత్వం కోసం ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుందని కలెక్టర్ వెల్లడించారు. ఇకపై ప్రతి భూమి రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా ఆ భూమి యొక్క సర్వే నిర్వహించి, మ్యాప్ తయారు చేయబడుతుంది. ఈ మ్యాప్‌ను కూడా భూమి యజమానికి అందించే పాస్ పుస్తకంలో పొందుపరుస్తారు. దీనివల్ల భవిష్యత్తులో భూ సరిహద్దులు మరియు యాజమాన్యానికి సంబంధించిన వివాదాలు తలెత్తే అవకాశం ఉండదని తెలియజేశారు. భూ భారతి చట్టం ప్రజలందరికీ మేలు చేకూర్చే ఒక గొప్ప చట్టమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విజ్ఞప్తి చేశారు. ఈ చట్టం అమలుకు సంబంధించి జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటో ందని ఆమె తెలిపారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అమ రేందర్, ఆర్.డి. ఓ, శ్రీనివాసులు, తహశీల్దార్ ఎండి యూసుఫ్ అలీ , ఎంపీడీవో కృష్ణయ్య, వ్యవసాయ అధికారి దీప్తి, దేవాలయ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,బిజేపి సీనియర్ నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, ఆయూబ్ పాషా, రమేష్ నాయక్, రెవెన్యూ అధికారులు, నాయకులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు తరలి రావాలి

**- జేపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి**



**చారకొండ, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
వరంగల్ లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ నేత , జేపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జే పల్లి లో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో వరంగల్ లో నిర్వహిస్తున్న సభకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవం తం చేయాలని అన్నారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలో గులాబీ శ్రేణులను ప్రజలను తరలిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రావు, తిరుపతయ్య పాల్గొన్నారు.

## ముక్తాల రమేష్ ఆర్థికసాయం



**వెల్దండ ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన మన ఊరి ఒగ్గు పోశయ్య గారి కుమారుడు ఒగ్గు కిరణ్ ను కుప్పగండ్ల యువ నాయకుడు, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకుగా, ఎల్లవేళల ఊరి బాగు కోరే మన మొక్తాల రమేష్ పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం, ఒక బియ్యం బ్యాగ్ కిరణ్ కుటుంబానికి అందజేశారు. కిరణ్ కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు జంగయ్య, ఊర జంగయ్య, దుబ్బ అంజయ్య, దుబ్బ రాములు, దుబ్బ నర్సింహ, గోరటి జంగయ్య, మాజీ వార్డు నంబర్ గోరటి కుమార్, గోరటి గణేష్, గోరటి కృష్ణ, ఊర రమేష్, గోరటి శ్రీశైలం, ఒగ్గు శరత్, గోరటి కృష్ణ, గోరటి శ్రీశైలం, గోరటి శంకర్, కూన నవీన్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు దుబ్బ ప్రశాంత్, బాబా, రాజేష్ రెడ్డి, నరేష్ రెడ్డి, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, మల్లేష్ గౌడ్, అనిఫ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంక్ మార్కులకు కేరాఫ్ అడ్రస్ స్కాలర్ కళాశాల




**వనపర్తి, బ్యూరో ఏప్రిల్ 22 జనంసాక్షి**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీలో జిల్లా మొదటి రెండవ ర్యాంకులు సాధించి చరిత్రను సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో 992 మార్కులు శిరీష, 991 మార్కులు స్రవంతి, 990 మార్కులు షాహిస్త తహనియా , ఎంపీసీ విభాగంలో 992 మార్కులు సోని, 989 మార్కులు రాజు, సిఈసి విభాగంలో 917 మార్కులు శృతి, 916 మార్కులు చందు, 913 మార్కులు హర్షిత ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 436 మార్కులు సుస్మిత, 435 మార్కులు అలీషా షాజీ, 434 మార్కులు సంధ్యారాణి, 433 మార్కులు మహాలక్ష్మి, 432 మార్కులు శ్రావణి, ఆస్మా, 430 మార్కులు బాంధవి, బిందు , ఎంపీసీ విభాగంలో 465 మార్కులు నర్మద, 463 మార్కులు శిరీష, గీత, ప్రణవి, విజయ్ కుమార్, సి ఈ సి విభాగంలో 341 మార్కులు శ్రావణి సాధించారు. అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ మధుసూదన్ గుప్తా, డైరెక్టర్లు జగదీశ్వర్, వరప్రసాద రావు నాగేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి లు పాల్గొన్నారు.




## సివి రామన్ కళాశాల విద్యార్థుల విజయకేతనం




**వనపర్తి,బ్యూరో ఏప్రిల్ 22 జనంసాక్షి**
వెలువడిన ఇంటర్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని సివి రామన్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో విజయభేరి మోగించి వనపర్తి జిల్లాలోనే చరిత్రను సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 993 మార్కులు చరణ్ తేజ , అర్షియా, 992 మార్కులు రాధిక, అక్షయ, విశ్వతేజ, 991 మార్కులు సంధ్య, 990 మార్కులు అక్షిత, తులసి, బైపీసీ విభాగంలో 988 మార్కులు అక్షయ, 984 మార్కులు మౌనిక, 982 మార్కులు శ్వేత, నవ్య ప్రథమ సంవత్సరంలో 900 కు పైగా 8 మంది విద్యార్థులు సాధించి జిల్లా స్థాయిలో రికార్డ్ లు సృష్టించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ వీరయ్య, జాన్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, కోశాధికారి కుమారస్వామి, ప్రిన్సిపల్ ప్రకాష్ మల్లికార్జున్ లు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వీపనగండ్ల, ఏప్రిల్ 24 (జనం సాక్షి)**
మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని, గోవర్ధనగిరి, కల్వరాల, సంగినేనిపల్లి, తూముకుంట, బొల్లారం గ్రామాలలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా మండలి సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి ఉమాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ కేంద్రాలలో ప్రభుత్వమే పూర్తిగా కొంటుందని అన్నారు. రైతులు మధ్యవర్తులను దళాలను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వమే రైతు పండించిన ప్రతి గింజలు కొంటుందని రైతు బ్యాంకు ఖాతాలోకి డబ్బులు ప్రభుత్వమే జమ చేస్తారని అన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారి అరుణ, ఏపీఎం బుచ్చన్న, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చిట్టెమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎస్. రవీందర్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, వెంకట రాములు, మోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు, వీ ఎ వోలు, బుక్ కీపర్ లు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడి అమానవీయ చర్య

**- విశ్వహిందూ పరిషత్**

**జడ్చర్ల, ఏప్రిల్ 23 (జనం సాక్షి):** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో హిందూ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానవీయ చర్య అని జడ్చర్ల విశ్వహిందూ పరిషత్ సభ్యులు, హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం



బుధవారం జడ్చర్ల అంబేద్కర్, పూలే చౌరస్తా నుండి నేతాజీ చౌరస్తా వరకు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో క్రోవత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి క్షమించరానీ క్రూరమైన చర్య అని, అమాయక పౌరులపై ఉప్రవాదుల దాడి పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్రాన్ని కోరారు. ఉగ్రదాడి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు, హిందూ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**వీపనగండ్ల ఏప్రిల్ 24 (జనం సాక్షి )**
మండలం పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన కాటముని రామన్ గౌడ్ అనే వ్యక్తి విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు స్థానిక మండల ఎస్సై కె. రాణి తెలిపారు. స్థానిక ఎస్సై వివరాల ప్రకారం మంగళవారం రాత్రి 10 గంటల తర్వాత ఇంటి ఆవరణలోని సంపులోకి నీళ్లు నింపాలని బోరు స్విచ్ వీసే ప్రయత్నంలో కరెంటు తీగ కాపర్ తీగ తెరిచి ఉండడంతో చేతికి తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు. నీటిలో మృతదేహం పడిపోవడంతో కుళ్లిపోయిన స్థితిలో ఉన్నదని అన్నారు. మృతుడి భార్య రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని అన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించడంపై అవగాహన ర్యాలీ



**మల్దకల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రము దశమి కట్ట దగ్గర బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో బాల్య వివాహాలను నివారించడం,బాల కార్మికులను నిర్మూలించడం రక్త హీనత,పౌష్టికాహారం పై వివిధ హింసల నుండి పిల్లలను రక్షించడం పై ఆట పాటలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ హేమలత మాట్లాడుతూబాలలందరు శ్వేతాయుత వాతావరణంలో పెరగాలని, చిన్న వయస్సులో పెళ్ళిలు చేయడం చట్ట రీత్యా నేరమని,బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే సమస్యలు, నష్టాలు గురించి అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. 1000 రోజుల పోషణ మాసములో మంచి పౌష్టికాహారం గల ఆహారం తీసుకోవాలని బయట ఫుడ్ కి దూరంగా ఉండాలని చెప్పార చెప్పారు. కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ కౌన్సిలర్ సురేష్,ఓఆర్ డబ్ల్యూ ప్రకాష్, సూపర్వైజర్లు నాగరాణి,యామిని, సంధ్, యసాంస్కృతిక సారధి కళాకారులు కృష్ణ, ప్రసాద్, హజరత్, కేశవులు, స్వామి, భూపతి,హెడ్ కానిస్టేబుల్ గోపాల్, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు,కిషోర బాలికలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## భూ సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 23(జనం సాక్షి)**
భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేట మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమాదేవి ఏడిఏ విజయనిర్మల తహసిల్దార్ మన్నన్ ఎంపీడీవో దామోదర్ ఏవో లక్ష్మి ప్రవీణ్ పాల్గొన్నారు.

## కుటుంబ తగాదా.. పెట్రోల్ పోసుకొని..

**పాపన్నపేట,ఏప్రిల్ 23(జనంసాక్షి):**



కుటుంబ తగాదాకు..ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఓ యువకుడు మృతి చెందాడు. స్థానిక ఏఎస్ఐ సంగన్న కథనం ప్రకారం..కొడుపాక గ్రామానికి చెందిన అవుసుల శ్రీకాంత్ (24) స్వర్ణకారుడుగా పని చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 21న రాత్రి ఇంట్లో భార్య,తల్లికి మధ్య కుటుంబ సంసార విషయంలో చిన్నపాటి గొడవ చోటు చేసుకుంది. ఇద్దరినీ ఏమి అనలేక మనస్తాపం చెందాడు. వంటింట్లోకి వెళ్లిన శ్రీకాంత్ అక్కడ ఉన్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకున్నాడు. వెంటనే గమనించిన కుటుంబీకులు చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికీ తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు.మృతుడి భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ వెల్లడించారు.

# చలో వరంగల్ సభ గోడ పత్రిక ఆవిష్కరణ

**- పాల్గొన్న వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్**



**రేవల్లి, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

రేవల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఈనెల ఏప్రిల్ 27 న వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు రేవల్లి మండలం లోని గ్రామాల ప్రజలు వేలాది గా తరలివచ్చి సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ గోడ పత్రికను వనపర్తి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్ ఆవిష్కరణ చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వనపర్తి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణా లో నీళ్లు నిధులు నియామకాలు అనే నినాదంతో పేద ప్రజల కోసం పోరాటం చేసి ఆవిర్భవించిన పార్టీ ప్రజల పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాపూరిత 420 హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో నూకలు చెల్లాయన్నారు. సీఏం రేవంత్ రెడ్డి భూ భకాసరుడని, కొడంగల్‌లో తన అల్లుని ఫార్మసిటీ కోసం గిరిజనుల భూములను లాక్కోవదంతో ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులు పెట్టి భయపెట్టారు. వనపర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకపోవడం విడ్డూరమన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో రెండు లక్షల ఉద్యోగాలు, ఆరు గ్యారెంటీ ఎలా అమలు చేస్తామని హామీ ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిందన్నారు. రాష్ట్రంలో లంకె బిందెలు ఉన్నాయని అధికారంలోకి వస్తే ఇక్కడ ఖాళీ కుండలు ఉన్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో భూ దందాలు చేయడం కోసమే ధరణి స్థానంలో భూభారతి అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షలు రైతు రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి రుణ మాఫీ చేయలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సకాలంలో రైతుబంధు సమయానికి రైతుల ఖాతాలో జమ అయ్యేవి అన్నారు . కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎకరానికి 7500/- ఇస్తామని ఇప్పటికీ కూడా ఇవ్వకుండ రైతులను మోసం చేస్తుందన్నారు. ఈనెల 27న జరిగే వరంగల్ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యతిరేకతను చూసి తన ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేవల్లి మండల మాజీ ఎంపీపీ సేనాపతి, జిల్లా గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు కురుమూర్తి, జిల్లా మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, సినియర్ నాయకులు శివరాం రెడ్డి, నాగపూర్ ఎంపీటీసీ శ్రీశైలం, గోపాల్ పేట వైస్ ఎంపీపీ శేఖర్, కో ఆప్షన్ మెంబర్ ఖాజా, అబ్బాస్, కాళ్ళ కుర్మయ్య, సుధాకర్ రెడ్డి, పరమేష్, కృష్ణ, రమేష్, టీ రాము, మధు, ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భాజపా నాయకుల అరెస్టులు సరికాదు

**- ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిధి,అమీన్పూర్ ఏప్రిల్ 23 (జనం సాక్షి)**



ఆలయ పరిశీలనకు వెళ్తున్న భాజాప నాయకులను అరెస్టు చేయడం సరైనది కాదని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు. జిన్నారం మండల కేంద్రంలో మంగళవారం రాత్రి హిందూ దేవాలయంలో ముస్లిం మైనారిటీ విద్యార్థులు విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకొని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి బిజెపి నాయకులు తరలి వర్ని సుల్తాన్పూర్ రింగ్ రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. జిన్నారం వెళ్తున్న బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో రింగ్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ విగ్రహాలను ధ్వంసం చేసిన ముస్లిం మైనారిటీ విద్యార్థులపై చర్యలు తీసుకోకుండా పోలీసులు ఆలయాన్ని పరిశీలించడానికి వెళ్తున్న వారిని అరెస్టులు చేస్తున్నారన్నారు. జిన్నారం గ్రామంలో ఉన్న మదర్సా లో విద్యార్థులకు ఉగ్రవాద శిక్షణ ఇస్తున్నారని ఆరోపించారు. విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై, వారికి సహకరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కష్టపడి చదివే వారు ఎక్కడైనా రాణిస్తారు



**టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్**

**జహీరాబాద్, ఏప్రిల్ 23 (జనం సాక్షి)**

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన బిజీ సరయు అనే విద్యార్థిని గౌరవించడమే కాదు, ఆమె విజయాన్ని అందరికి ఆదర్శంగా నిలిపే ఉద్దేశంతో టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్ ప్రత్యేకంగా సన్మానించారు. జహీరాబాద్ పట్టణంలోని ఆర్ఎల్ఆర్ జూనియర్ కళాశాలలో బైపీసీ గ్రూపులో చదువుతున్న సరయు 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి ఈ ఘనతను సాధించింది. ఈ సందర్భంగా తన్వీర్ మాట్లాడుతూ, "కష్టపడి చదివే విద్యార్థులు ఎక్కడ ఉన్నా రాణించగలుగుతారు. సరయు లాంటి ప్రతిభావంతుల కోసం విద్యా వ్యవస్థ మార్పులు సాధికారంగా పనిచేస్తున్నాయి. మారుమూల ప్రాంతాల విద్యార్థులు కూడా ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధిస్తున్నారని అన్నారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన సరయు, సమర్థతతో చదువుతూ, కుటుంబానికి, కళాశాలకు, జహీరాబాద్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొచ్చిందని ఆయన ప్రశంసించారు. విద్యార్థిని సరయుని పూలమాల, శాలువాలతో సన్మానించి, ఆమెను మరింత ఉన్నత విజయాల సాధనకు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మాన్కాల్ సుభాష్ గుప్తా, సీనియర్ నాయకులు రంజోల్ వైద్యనాథ్, శ్రీకాంత్ రెడ్డి, మహమ్మద్ కుతుబుద్దీన్, మహమ్మద్ జహంగీర్, రంగా అరుణ్ కుమార్, మహమ్మద్ తాజుద్దీన్, బిజీ సందీప్, బాల్ రెడ్డి, నిజాం విద్యార్థినిని అభినందించారు.



## భూ వివాదాల పరిష్కారానికి 'భూ భారతి' దోహదం

**కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 23 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం -2025 నిర్వహిస్తుందని కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. బుధవారం కంది మండలం రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం, రెవిన్యూ అవగాహన సదస్సులో ముఖ్య అతిధులుగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరూ హాజరైనారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సందేశాన్ని రైతులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన చట్టం సాదా బై నామాలకు పరిష్కారాలు దొరుకుతాయని, పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయించబడతాయని, ఉచిత న్యాయ సహాయం కూడా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, రైతులు, రైతు సంఘం నాయకులు, రెవెన్యూ అధికారులు, ప్రజలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎం కళాశాల విద్యార్థినికి సన్మానం

**- అభినందించిన ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి**

**జోగిపేట ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

2024 -25 విద్యా సంవత్సరం సెకండ్ ఇయర్ ఫలితాలను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, విద్యాశాఖ అధికారులతో కలిసి విడుదల చేసిన ఈ ఫలితాల్లో జోగిపేట మున్సిపల్ పట్టణంలో ఉన్న ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి మంచి మార్కులు పొందారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరపు విద్యార్థులు వెలుబడిన ఇంటర్ ఫలితాల్లో తమ సత్తా చాటుకున్నారు. ఎం. హరి చందన బైపీసీలో 983-1000, సంబ్రిన్ బైపీసీలో 979-1000, బి.శ్రావణి ఎంపీసీలో 974-1000 మార్కులు సాధించగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఆర్ నేహా సీఈసీ 491-500 మార్కులు సాధించారు పి.అర్జున్ 949-1000, సిఈసి, వై. చందు 948-1000 మార్కులు సాధించి టౌన్ టాపర్స్ గా నిలిచారు మిగతా విద్యార్థులు కూడా వెలువడిన ఫలితాల్లో తమ అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి నరసింహారెడ్డి కరస్పాండెంట్ చంద్రశేఖర్ లు విద్యార్థులను అభినందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ముందు ముందు ఇలాంటి ఫలితాలు మరిన్ని సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి అన్నారు.




## ఘనంగా అంగన్వాడీ వార్షికోత్స వేడుకలు

**జోగిపేట ఏప్రిల్23( జనం సాక్షి):**

జోగిపేట పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని పదవ వార్డులో నిర్వహించిన 5,6,8,13, అంగన్వాడి కేంద్రాల వార్షికోత్సవ వేడుకలు ఆటపాటలతో కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అవార్డు మాజీ కౌన్సిలర్ రేఖ ప్రవీణ్ కుమార్ హాజరై మాట్లాడారు అంగన్వాడి కేంద్రాలకు ప్రభుత్వం పోషకాలతో కూడిన పౌష్టికాహారం అందజేస్తుం దని బాలింతలకు పిల్లలకు ప్రభుత్వ పరంగా అందించే పౌష్టికాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మహిళా అధ్యక్షురాలు పద్మ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లలు ,తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

